....నిపుణ పేజీల్లో....
- భారత్-చైనా మధ్య యుద్ధం జరిగిన ఏడాది?
- పత్తి ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉన్న దేశం?
- ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రస్తుత చైర్మన్ ఎవరు?
- 'దర్వాజే పే దస్తక్' ప్రోగ్రాం ప్రారంభించిన రాష్ట్రం?
- 2023 ఇటాలియన్ గ్రాండ్ ప్రిక్స్ విజేత?



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



- ఈనెల 14న రింగ్ ఆఫ్ ఫైర్ సూర్యగ్రహణం!
- అధ్యక్ష వ్యవస్థ దిశగా భారత్: ఫాలీ నారీమన్
- హైదరాబాద్‌లోనే ఆఫీస్ స్పేస్ ఎక్కువ: సీబీఆర్ఈ
- రాష్ట్రంలో 'కంట్రోస్ ఎస్' 16 వేల కోట్ల పెట్టుబడి
- రాజస్థాన్‌లో బీజేపీ ఎంపీ ర్యాలీపై జనం రాళ్లదాడి

-లోపలి పేజీల్లో..



శుక్రవారం FRIDAY 13.10.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+16/12 Pages: 14+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 129 ‖ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

శుక్రవారం, సూర్యోదయం: 6-08, సూర్యాస్తమయం: 5-56. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి రాత్రి 9-21. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పగలు 2-11 వరకు. వర్జ్యం: రాత్రి 11-22 నుంచి రాత్రి 1-06 వరకు. రాహుకాలం: ఉదయం 10-34 నుంచి పగలు 12-02 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-30 నుంచి ఉదయం 9-17 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 12-25 నుంచి పగలు 1-12 వరకు. అమృతకాలం: ఉదయం 6-12 నుంచి ఉదయం 7-58 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# నాడు మన తెలంగాణ పరాధీనమైందెట్ల?

మనుషులు చచ్చిపోతారు.. కానీ మాటలు చచ్చిపోవు.. అన్నాడు కవి తిలక్! కొన్ని సార్లు మాటలు కూడా మరుపులో మాయమై పోవచ్చు. కానీ, మనిషికైనా మాటకైనా సాక్షి కాలం. కేవలం సాక్షిమాత్రమే కాదు కాలం తీర్పరి కూడా!

> నిన్నగాక మొన్న పుట్టినవాళ్లు ఎన్ని మాటలైనా చెప్పవచ్చు. 'ఒక్క చాన్స్ ప్లీజ్' అంటూ ఖడ్గం సినిమాలో నటుడిలా డైలాగులు చెప్పవచ్చు. కానీ కాలప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణపై ఎన్ని ఖడ్గప్రహారాలు చేసిందో చరిత్రకు తెలుసు. ఆ పార్టీ తెలంగాణ ఇచ్చిందనే వాదన ఎంత అసంబద్ధమో.. ఎంత అసందర్భమో 60 ఏండ్ల చరిత్ర పుటలు విస్పష్టంగా వివరిస్తూనే ఉన్నాయి.

ప్రత్యేక తెలంగాణ ఏర్పడి పదేండ్లయి.. రాష్ట్రం మూడోసారి (సాంకేతికంగా రెండోసారి) ఎన్నికలకు వెళ్తూ తెలంగాణ సమాజం భవిష్యత్తుకు ఓటువేయనున్నది. భావి ప్రయాణమార్గాన్ని నిర్ణయించుకోవాలంటే గతాన్ని గుర్తుచేసుకోవడం అత్యవసరం. ఒక పార్టీ ఇంతకుముందు ఏంచేసింది అన్నది సమగ్రంగా తెలుసుకున్నప్పుడే అది రేపు మనకు ఏం చేస్తున్నదనేది తెలుస్తుంది. ఒక రాజకీయ పక్షం తెలంగాణను ఎన్నిసార్లు ఎలా వంచించిందో అర్థమైనప్పుడే రేపు అది మనతోచేసే వ్యవహారమేమిటో మనసుకు పడుతుంది.

> మాటల ఘాటుతో, గ్యారెంటీల ఆటతో ముందుకు వస్తున్న కాంగెస్ పార్టీ అసలు స్వభావమేమిటో తెలుసుకోవాలంటే 60 ఏండ్ల చరిత్ర పుస్తకాన్ని ఒక్క సారి తిరగవేయాల్సిందే! ఇవి విమర్శలు కావు.. ఆరోపణలు అంతకంటే కావు.. అబద్ధాలు ఎంత మాత్రమూ కాదు.. 60 ఏండ్ల చరిత్రలో రికార్డయిన నిఖార్సయిన వాస్తవాలు.




'తెలంగాణ - కాంగ్రెస్ పార్టీ - 60 ఏండ్ల వంచనా పర్వం'పై చరిత్ర పరిశోధకుడు డాక్టర్ ఎంఏ శ్రీనివాసన్ రాసిన ప్రత్యేక కథనాలు నేటి నుంచి..

- తెలంగాణపై సానుభూతి నటించిన నెహ్రూ
- నష్టమని తెలిసినా నాడు అస్తిత్వ హరణం
- వద్దు వద్దంటూనే చివరికి ఆంధ్రాతో విలీనం
- ప్రతి సందర్భంలోనూ ద్రోహి కాంగ్రెస్ పార్టీయే
- ఢిల్లీకి ఆది నుంచీ టీ-కాంగ్రెస్ బాంచెన్‌గిరీ
- సొంత ఆస్తిలా రాసిచ్చిన నాటి నాయకులు
- పార్టీలు, ప్రజల మాటను పట్టించుకోని పెద్దలు

**చరిత్ర** ప్రతి సందర్భంలో ఏదో ఒక రకంగా రికార్డ్ అవుతూనే ఉంటుంది. ఎన్నో సంక్లిష్టతలను, అడ్డంకులను అధిగమించి విజయం సాధించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ చరిత్ర కూడా రికార్డు అయినప్పటికీ, ఇంకా విశ్లేషణ పూర్తిగా › 8వ పేజీలో

60 ఏండ్ల ద్రోహ చరిత్ర 1





## గంగాజలంపై జీఎస్టీ వెనక్కి తగ్గిన కేంద్ర సర్కార్

పన్ను లేదని సీబీఐసీ వివరణ

ఎన్నికల వల్లే 'యూటర్న్'?!

› 11

## బీటెక్ బీఈడీ చదివితే డీఎస్సీకి అర్హులే

స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్, ఫిజిక్స్ పోస్టులకు వారూ పోటీ పడొచ్చు

రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు

› 2

## బదిలీ అధికారుల స్థానంలో కొత్త జాబితా

ఈసీకి రాష్ట్రం ప్రతిపాదనలు

ఈ నెల 20న 100 కంపెనీల కేంద్ర బలగాల రాక

తర్వాత మరో 200 కంపెనీలు

› 7

## రైల్వే రిజర్వేషన్ బదిలీ చేసుకోవచ్చు

ప్రయాణికులకు రైల్వేశాఖ వెసులుబాటు

కుటుంబీకులకు టికెట్ బదలాయించొచ్చు

24 గంటల ముందు రిక్వెస్ట్ తప్పనిసరి

› 2



గాజాపై ఇజ్రాయెల్ జరిపిన దాడిలో తీవ్రంగా గాయపడిన బాలుడిని దవాఖానకు తరలిస్తున్న స్థానికులు

# సిరియాతో వార్

## ఎయిర్‌పోర్టులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

## నిన్న లెబనాన్‌లోని టార్గెట్లపై కూడా బాంబులు



సిరియా రాజధాని డమాస్కస్ ఎయిర్‌పోర్టుపై ఇజ్రాయెల్ వైమానిక దాడుల దృశ్యం

- **గాజాపై గ్రౌండ్ ఆపరేషన్‌కు సన్నాహం**
- **హమాస్‌కు అండగా నిలుస్తున్న ఇరాన్**
- **క్రమంగా విస్తరిస్తున్న అరబ్ యుద్ధం?**

జెరూసలేం, అక్టోబర్ 12: హమాస్ మిలిటెంట్లను మట్టుబెట్టడమే లక్ష్యంగా గాజాపై బాంబుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ తాజాగా సిరియాను లక్ష్యంగా చేసుకున్నది. ఆ దేశ రాజధాని డమాస్కస్, మరో ప్రధాన నగరం అలెప్పోపై గురువారం దాడులకు దిగింది. రెండు నగరాల్లోని విమానాశ్రయాలపై బాంబుల వర్షం కురిపించింది. ఇజ్రాయెల్ సేనల దాడుల కారణంగా రెండు విమానాశ్రయాల్లోని రన్‌వేలు భారీగా దెబ్బతిన్నాయి. దీంతో విమాన సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. సిరియాకు చెందిన న్యూస్ ఏజెన్సీ సనా ఈ విషయాన్ని వెల్లడించింది. దాడుల విషయాన్ని జెరూసలేం పోస్ట్ ధ్రువీకరించింది.

**ఇరాన్ లక్ష్యంగానే దాడులు**

ఇజ్రాయెల్ దాడులకు పాల్పడిన సమయంలో ఇరాన్ దౌత్యవేత్తల విమానం సిరియాలోని విమానాశ్రయంలో దిగాల్సి ఉన్నది. ఆ సమయంలోనే బాంబుల వర్షం కురిసింది. దీంతో ఇరాన్‌కు చెందిన మహన్ ఎయిర్ ఫ్లైట్ అక్కడ ల్యాండ్ అవకుండానే వెనుదిరిగింది. ఇరాన్ › 10వ పేజీలో

# యంగ్ తరంగ్

## బీఆర్ఎస్ అభ్యర్థుల్లో అత్యధికులు యువనేతలే

## జాబితా కూర్పులో అనుభవం,యువతరం మేళవింపు



*యువతరంగం.. అనుభవసారం.. ఈ రెండింటిని మేళవించి బీఆర్ఎస్ తన విజయపరంపరను కొనసాగిస్తున్నది. ఇదే తన విజయ రహస్యమని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటివరకు సాధించిన ఎన్నికల విజయాలు నిరూపించాయి. బీఆర్ఎస్ రాజకీయ ప్రత్యర్థులు సైతం ఇదే విషయాన్ని అంగీకరిస్తున్నారు. రాజకీయాల్లో 18 నుంచి 50-55 సంవత్సరాల వారిని యువ నాయకులుగా చెప్పుకొనే సంప్రదాయం ఉన్నది. ఈ లెక్కన బీఆర్ఎస్‌లో బరిలో నిలుపుతున్న 119 మంది అభ్యర్థుల్లో 68 మంది(57 శాతం) 55 ఏండ్లలోపువారే కావడం విశేషం.*

హైదరాబాద్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణ): పాలనలో.. రాజకీయాల్లో యువరక్తం రావాలని ఉద్యమకాలం నుంచి బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అనేక సందర్భాల్లో చెప్పారు. ఎన్నికల సమరంలో ప్రత్యర్థి పార్టీలను కేసీఆర్ తన సమ్మోహన కూర్పుతో కకావికలం చేస్తారు. రాష్ట్రంలో ఇప్పటివరకు జరిగిన రెండు అసెంబ్లీ ఎన్నికల్లో ఇప్పుడు జరగబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తన ప్రత్యర్థుల ముందు ఇదే సవాల్‌ను ఉంచింది. ఎన్నికల బరిలో నిలిచే పార్టీల్లో ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థుల కొరతతో కొట్టుమిట్టాడుతున్నాయి. ఒకవేళ ఉన్నా ఆ పార్టీలు కురువృద్ధుల ఆధిపత్యంతో కునారిల్లుతున్నాయి. 2014, 2018 ఎన్నికల్లోనే కాకుండా ఈసారి కూడా బీఆర్ఎస్ పార్టీ కొత్తవారికి అవకాశం కల్పించింది. 2018 తరువాత జరిగిన ఉప ఎన్నికల్లోనూ యువ రక్తానికి అవకాశాలిచ్చింది. నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ కురువృద్ధుడు జనారెడ్డిపై నోముల భగత్ అనే యువకుడిని బరిలో నిలిపి అతిసునాయాసంగా విజయం సాధించింది. ఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే, 63 ఏండ్ల కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని బరిలో నిలిపింది. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గం నుంచి రాజకీయ కుటుంబ నేపథ్యం ఉన్న వివేక్‌పై బాల్క సుమన్‌ను నిలిపి జయకేతనం ఎగురవేసింది. తుంగతుర్తిలో గాదరి కిశోర్ లాంటి ఎంతోమంది యువకులకు బీఆర్ఎస్ › 2వ పేజీలో

## కదనరంగంలో కృష్ణార్జునులు

- ఇప్పటికే 64 నియోజకవర్గాలను చుట్టేసిన మంత్రులు కేటీఆర్, హరీశ్ › 2
- జనంతో మమేకం.. శ్రేణుల్లో ఉత్సాహం
- తొలిదశ ప్రచార పర్వం విజయవంతం

## 54 నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలు

› 8









## గాంధీభవన్‌పై బీసీ నేతల దండయాత్ర

- నేడు కాంగ్రెస్ ఆఫీసు ముట్టడికి సొంత పార్టీ నాయకుల పిలుపు
- 34 టికెట్లు ఇవ్వాలని డిమాండ్
- లేదంటే ఎన్నికల్లో సత్తా చూపిస్తాం
- సర్వేల పేరుతో టికెట్లు ఇవ్వకుండా చేస్తున్నారంటూ నేతల ఆరోపణ

హైదరాబాద్, అక్టోబర్ 12(నమస్తే తెలంగాణ): కాంగ్రెస్‌లో బీసీల లొల్లి తారస్థాయికి చేరింది. ఆ పార్టీ బీసీ నేతలు గాంధీభవన్ లోనే కూర్చొని ఏకంగా గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చారు. గురువారం గాంధీభవన్‌లో బీసీ నేతలు పొన్నాల లక్ష్మయ్య, పొన్నం ప్రభాకర్, కత్తి వెంకటస్వామి, చెరుకు సుధాకర్, వీ హనుమంతరావు, మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులు సమావేశమయ్యారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీసీలకు కనీసం 34 సీట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం › 7వ పేజీలో



## ఆకలి భారతం

### ఆకలిసూచీలో దేశం మరింత పతనం

### 2014లో 55వ ర్యాంకు, ఇప్పుడు 111

- మోదీ తొమ్మిదేండ్ల పాలనలో దేశం దుస్థితి ఇది
- దక్షిణాసియాలో కిందినుంచి రెండో స్థానం మనదే
- సూడాన్, రువాండా, కాంగో తదితర పేద దేశాలూ మనకంటే ఎంతో మెరుగైన స్థానంలో › 11
- పాకిస్థాన్, బంగ్లా, లంక కంటే కూడా తీసికట్టు
- జీహెచ్ఐ నివేదికలో వెల్లడైన సంచలన వాస్తవాలు
- ఎప్పటిలాగే నివేదికను తప్పుబట్టిన కేంద్రప్రభుత్వం

# కేసీఆర్ ముందు 'చూపు'

## ఆర్థిక వ్యవస్థకు ఆత్మరక్ష.. కంటివెలుగు

- నివారించదగిన అంధత్వంతో ఉత్పాదకత కుంటు
- దేశ ఆర్థిక వ్యవస్థకు ఏటా 2.24 లక్షల కోట్ల నష్టం
- ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ తాజా అధ్యయనంలో వెల్లడి
- ఐదేండ్ల కిందటే సమస్యను గుర్తించిన సీఎం కేసీఆర్
- ఉత్పాదకత పెరిగి.. జీఎస్డీపీ, తలసరిలో రికార్డులు

కంటివెలుగుతో అంధత్వరహిత రాష్ట్రం దిశగా తెలంగాణ

› 3



కంటి సమస్యలు ప్రత్యక్ష్యంగా మనిషికే కాదు.. పరోక్షంగా ఆర్థిక వ్యవస్థకూ నష్టదాయకమేనని ఐక్యరాజ్య సమితి గుర్తింపుపొందిన ప్రఖ్యాత సంస్థ 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఐఏపీబీ)' తాజాగా వెల్లడించింది. అయితే, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ఐదేండ్ల క్రితమే గుర్తించారు. 'కంటి వెలుగు' పేరిట బృహత్తర మిషన్‌కు అంకురార్పణ చేసి.. అంధత్వరహిత తెలంగాణకు బాటలు వేశారు. తద్వారా పౌరుల కంటి సమస్యలకు చెక్ పెట్టి.. వారి ఉత్పాదకత శక్తిని పెంచి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేస్తున్నారు.



## టెలిమానస్ సేవలు భేష్

- తెలంగాణకు జాతీయస్థాయి అవార్డు
- చిన్న రాష్ట్రాల క్యాటగిరీలో దేశంలో నం.1
- ఢిల్లీలో పురస్కారాన్ని అందజేసిన కేంద్రం
- టోల్‌ఫ్రీ నంబర్ 14416తో మానసిక చికిత్సలో రాష్ట్రం అత్యుత్తమ సేవలు › 3
- ఏడాదిలో 34,522వేల మందికి కౌన్సెలింగ్